www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 343 | ఆదివారం, 10 మే, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 343 | SUNDAY, MAY 10, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## రేపట్నుంచి విద్యా వారోత్సవాలు

• అన్ని జిల్లాల నుంచి విదార్థులు భారీగా హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలి • కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఆదేశం

2 లో..



# ఎట్టకేలకు ఉత్కంఠకు తెర

• తమిళనాడు కొత్త సిఎంగా విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు • నేడు ఉదయం 10గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం • మద్దతు లేఖలు సమర్పణ గంటన్నరకు పైగా చర్చలు • గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత • 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన • బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం




చెన్నై: తమిళనాడు రాజకీ యాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితుల య్యారు. దీంతో ఆయన నేడు ఉదయం 10గంట లకు తమిళనాడు సిఎంగా ప్ర మాణం చేయను న్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పా ట్లు పూర్తయ్యా యి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించు తూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వ నాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకు ముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్న ర్‌ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పా ర్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లే ఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిము షాలు వీరి భేటీ మిగతా 2లో..



# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి



• పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు
• రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్
• పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే9: ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుం దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవ సరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మా ట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని ని ర్ణయించు కున్నామని చెప్పారు.ట్రాఫిక్ ని యంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభి వృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్ల డించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమిం చేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మడు భాగాలుగా విభజించు కున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియా ను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔట ర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట మిగతా 2లో..



## ముఖ్యమంత్రికి రెతులంటే పట్టింపులేదు..

• అకాల వర్షాలతో నష్టపోయినా చర్యలు లేవు
• కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం
• అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీలేదు • కెసిఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం
• మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత హరీష్‌రావు విమర్శలు

2 లో..

# బెంగాల్ సిఎంగా సువేందు ప్రమాణం

• ఆయనతో పాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం • ప్రమాణం చేయించిన గవర్నర్ ఆర్.ఎన్.రవి • హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ • పలువురు కేంద్ర మంత్రులు, ఏపీ సిఎం చంద్రబాబు సహా పలు రాష్టాల సిఎంలు హాజరు • బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం • అశేషంగా హాజరైన ప్రజలకు అభివాదం





కోల్‌కతా, (వార్త వేదిక సూర్య)-మే9: పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సు వేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌం డ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్. రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగా ల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రా ష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రా మాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్ర మాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రి గేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రా జ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీ యే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చం ద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రే ఖా గుప్తా, భాజపా

## బండి సంజయ్ తనయుడిపై పోక్సో కేసు



• మైనర్ బాలికపై అత్యాచరం జరిపినట్లు ఆరోపణలు?

2 లో..

# నేడు తెలంగాణకు ప్రధాని మోడీ

• సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బహిరంగ సభ • డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులపై నిషేధం • 2వేల మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు: • మల్కాజిగిరి డిసిపి సుమతి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే9: హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు నగర యంత్రాంగం అన్ని ఏర్పా ట్లూ పూర్తి చేసింది. ఈ సభకు సంబం ధించి భద్రత, ట్రాఫిక్ నియంత్ర ణపై మల్కాజిగిరి డిసిపి సుమతి కీలక వివ రాలను వెల్లడించారు. సభను ప్రశాం తంగా నిర్వహించేందుకు సుమారు 2,000మంది పోలీసులతో భారీ బం దోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆమె తెలి పారు. భద్రతా మిగతా 2లో..





సంపుటి: 1 సంచిక: 343 వార్త వేదిక సూర్య ఆదివారం, 10 మే, 2026

## నేడు ప్రధాని బహిరంగ సభ

(మొదటి పేజీ తరువాయి)

కారణాల దృష్ట్యా సభా ప్రాంగణంలోకి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించారు. బహిరంగ సభ దృష్ట్యా.. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9 గంటల వరకూ పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆం క్షలు అమల్లో ఉంటాయని సీపీ స్పష్టం చేశారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రోడ్లపై ఎక్కడైనా వాహనాలను పార్క్ చేస్తే.. వాటిని వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేశామని, వాహనదారులు పార్కింగ్ స్థలాలను సుల భంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ (ఖీఖీ) కోడ్‌ల ను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరి ంచాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.

### చంద్రబాబు, పవన్ నివాసాలకు మోడీ

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా నగరంలోని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసాలకు ప్రధాని వెళ్లే అవకాశముంది. ఇప్పటికే చంద్రబాబు, పవన్ నివాస మార్గాల్లో భద్రతా సిబ్బంది ప్రధాని కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. పవన్ కళ్యాణం ముక్కు సర్జరీతో రెస్ట్ తీసుకుంటున్నారు. చంద్రబాబు శనివారం బెంగాల్ సిఎం సువేందు అధికారి ప్రమాణానికి కూడా హాజరయ్యారు.

## సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలం గాణ రైజింగ్‘2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయ డంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్న ట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీ సీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.ఆధునికీకరణ, పట్టణీకరణతో భవి ష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధి కారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లా డారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

## రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే9:

భూముల ధరల సవరణ నిర్ణయంతో తెలంగాణలో రిజి స్ట్రేషన్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. స్థిరాస్తుల మార్కెట్ విలు వ పెంచేందుకు కసరత్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో వి లువలు పెరగకముందే రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ప్ర జలు చొరవ చూపుతున్నారు. ఈ నెల 12 నుంచి 15 వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అదనంగా పని చేయనున్నా యి. ఆయా రోజుల్లో ఉదయం 9.30 గంటల నుంచి సా యంత్రం 6.30 గంటల వరకు పనివేళలుగా ప్రభుత్వం నిర్ణ యించింది. రిజిస్ట్రేషన్లకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండి పేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూర ల్, ఎల్బీ నగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొం డ ఆర్వో, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ కార్యాలయాల్లో అదన పు పనివేళలు ఉంటాయని ప్రభుత్వం తెలిపింది.

## కోమటిపల్లి రైల్వే సొరంగ మార్గంను నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని

వరంగల్, (వార్త వేదిక సూర్య)-మే9:

కాజీపేట రైల్వే సబ్ డివిజన్ పరిధిలోని మడో లైన్, కోమ టిపల్లి భూగర్భ రైల్వే సొరంగ మార్గాన్ని ప్రధాని నరేంద్రమోదీ హైదబాదాద్ నుంచి వర్చువల్‌గా ఆదివారం ప్రారంభించ నున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తర దక్షిణ భారతానికి ముఖ ద్వారమైన కాజీపేట రైల్వే జంక్షన్ సవిపంలోని కోమటిపల్లి వద్ద రైలు ట్రాఫిక్‌కు చెక్ పెట్టేందుకు రైల్వే శాఖ భూగర్భ సొరంగం మార్గం నిర్మించారు. దీంతో పాటు సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట‘ బ లార్షా, కాజీపేట‘ విజయవాడ సెక్షన్‌లో రైళ్ల రద్దీకి అనుగు ణంగా 421 కిలో విటర్ల మడో లైన్‌ను ఏర్పాటు చేశారు. గ్రాంట్ ట్రంక్ రూట్‌లో ఢిల్లీ‘సికింద్రాబాద్, విజయవాడ సెక్షన్‌లో రైళ్ల రద్దీని తగ్గించేందుకు రైల్వేశాఖ దాదాపు 12 ఏళ్ల కాలంలో దాదాపు రూ.4015 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసింది. ఈ రెండు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించి జాతికి అంకితం చేస్తారని రైల్వే అధికారులు వెల్లడించారు.

## లేగదూడను రక్షించే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన తండ్రీ కొడుకులు

ములుగు, (వార్త వేదిక సూర్య)-మే9:

ప్రమాదవశాత్తు బావిలో పడ్డ లేగదూడను రక్షించే క్రమం లో తండ్రీ కొడుకులిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద కర ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం కర్లప ల్లిలో శనివారం చోటు చేసుకుంది. తండ్రీకొడుకులైన రస్పుత్ రాజు, పవన్‌లు కర్లపల్లి గ్రామంలోని సుమారు 35 అడుగుల లోతైన బావిలో లేగదూడ పడిపోవడంతో దానిని కాపాడేం దుకు ఆ బావిలోకి దిగారు. అయితే ఇద్దరూ ఒకే తాడుతో బా విలోకి దిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తాడు ఒక్కసా రిగా తెగిపోవడంతో ఇద్దరు బావిలో పడిపోయి నీటిలో చిక్కుకున్నారు.



## రేపటి నుంచి విద్యా వారోత్సవాలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే9:

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహిం చేంచే విద్యాశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సవిక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియంలో నిర్వహించనున్న విద్యావారో త్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు బారి సంఖ్యలో హాజర య్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యాశాఖ ఆధ్వ ర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారీ కార్యక్రమా లకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సవిక్షించారు. ఈ వీడియొ కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్యా శాఖ కవిషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ , పౌర సరఫరాల శాఖ కవిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకు రైతులంటే పట్టింపులేదు..

సిద్దిపేట, (వార్త వేదిక సూర్య)-మే9:




అకాల వర్షాల వల్ల రైతు లు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మదు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ విటింగ్ కూడా పెట్టలేదని విమ ర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ విటింగ్‌లు పెట్టి రైతుల అవ సరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలే దని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మా ర్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెటెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024‘25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు.

## ఎట్టకేలకు ఉత్కంఠకు తెర



(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయుఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయుఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.

చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మదుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ అపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్త్‌లు మాత్రం వద్దని చెప్పింది. ‘మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం‘ అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ విడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయుఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సవిపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది.పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయుఎంఎల్: 2 ఉన్నాయి.

## బండి తనయుడు భగీరథ్‌పై పోక్సో కేసు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే9:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్ మరోసారి సోషల్ విడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంతకుముందు కూడా కాలేజీలో ఒక విద్యార్థిపై దాడి చేసి భగీరథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే భగీరథ్‌పై పాత వివాదాల నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో చేసిన ట్వీట్ ఇప్పుడు మళ్ళీ వైరల్‌గా మారింది. భగీరథ్‌ను ఇరాక్ మాజీ నియంత సద్దాం హుస్సేన్ కుమారుడు ఉదయ్ హుస్సేన్‌తో పోలుస్తూ ఆర్జీవీ అప్పట్లో చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ విడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

## బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహుతుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు







9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

### బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రజలకు సాష్టాంగ వందనం చేశారు. ఆ వీడియో సోషల్ విడియాలో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రం నలుమలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను చూసిన ప్రధాని మోదీ ముందుగా చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం మోకాళ్లపై కూర్చుని, చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. తమకు మద్దతుగా నిలిచిన ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విధంగా తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. దాదాపు పదిహేనేళ్లు పశ్చిమ బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో తృణమల్ కాంగ్రెస్‌లో ఉన్న సువేందు అధికారి, ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. బెంగాల్‌లో బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించి ఏకంగా ముఖ్యమంత్రి అయిపోయారు.

సంచిక: 343 వార్త వేదిక సూర్య హైదరాబాద్ ఆదివారం, మే 10, 2026



## బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు బీఫ్ షాపుల యజమానులు, నిర్వాహకులతో డీఎస్పీ కె. శివరాం రెడ్డి సమీక్ష

నల్లగొండ టౌన్ మే 9 (వార్తా వేదిక సూర్య)



బక్రీద్ పండుగను పురస్కరించుకుని పట్టణంలో శాంతిభద్రతలు, పరిశుభ్రత మరియు సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు పోలీసు శాఖ అప్రమత్తంగా చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో డిఎస్పీ కె. శివరాం రెడ్డి స్థానిక కార్పొరేటర్లు, ముస్లిం మత పెద్దలు, పండుగ నిర్వాహకులు మరియు బీఫ్ షాపుల యజమానులతో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. రానున్న బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా నిషేధిత జంతువులను ఎట్టి పరిస్థితుల్లోనూ వధించకూడదని, జంతువుల రవాణా సమయంలో వెటర్నరీ డాక్టర్ ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలాగే బహిరంగ ప్రదేశాలు, రోడ్ల పక్కన జంతువుల వధ పూర్తిగా నిషేధమని తెలిపారు. బీఫ్ షాపుల యజమానులు తమ వ్యాపార ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరదాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పండుగ సందర్భంగా పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, మిగిలిన జంతు వ్యర్థాలను రోడ్లపై లేదా మురుగు కాలువల్లో పారవేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వ్యర్థాలను మందపాటి ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి, మున్సిపల్ అధికారులు కేటాయించిన వాహనాల్లో లేదా నిర్ణీత ప్రాంతాల్లో మాత్రమే వేయాలని తెలిపారు. దీనిపై కార్పొరేటర్లు తమ వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పరిశుభ్రమైన వాతావరణం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

సోషల్ మీడియా వినియోగంపై కూడా డిఎస్పీ ప్రత్యేకంగా అప్రమత్తం చేశారు. కుర్బానీకి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేసి ఇతరుల మనోభావాలను దెబ్బతీయకూడదని సూచించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు లేదా సందేశాలు పంపించే వారిపై ఐటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని వాహనాలను అడ్డుకోవడం, గొడవలకు దిగడం వంటి చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించినా వెంటనే డయల్-100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా డిఎస్పీ కె. శివరాం రెడ్డి మాట్లాడుతూ, "బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక. ఈ పండుగను అందరూ సోదరభావంతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలి. ప్రజలు, వ్యాపారులు, మత పెద్దలు పోలీసు శాఖకు మరియు మున్సిపల్ అధికారులకు సహకరించి పట్టణంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలి" అని పిలుపునిచ్చారు.

## ఓటర్ జాబితా సవరణ కేంద్రాలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, మే 09(వార్త వేదిక సూర్య)



బౌద్ధనగర్ డివిజన్ కుమ్మరి లేన్ కౌసర్ మాజిద్ లోని వివిధ వార్డులో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ( ఎస్ఐఆర్) సహాయత కేంద్రాలను శనివారం మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరిని జాబితాలో తమ వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పేర్కొన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, కలిం, మస్తాన్ బాబా, బాకార్, ముజామర్, జగన్, సుంకు రామచందర్, అహ్మద్, మల్లేష్, ఇమ్రాన్, సుజాత, పాల్గొన్నారు

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర -ఇద్దరు నిందితులను అరెస్ట్

**104.5 కేజీల గంజాయి, దాదాపు (52.5 లక్షల విలువ), అశోక్ లేలాండ్ లారీ, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం.**

**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్.**

నల్గొండ టౌన్ మే 9 (వార్తా వేదిక సూర్య)






జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు నల్లగొండ పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా కేతేపల్లి పోలీసులు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠాను ఛేదించి, భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు ప్రధాన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు.

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు, నాకాబందీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తేది 09-05-2026 ఉదయం కేతేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సతీష్ గారికి విజయవాడ వైపు నుండి హైదరాబాద్ దిశగా భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం అందింది. వెంటనే ఎస్.ఐ గారు పోలీసు సిబ్బంది, క్లూస్ టీమ్, పంచులతో కలిసి కొర్లపహాడ్ టోల్ ప్లాజా సమీపంలో మాటువేసి తనిఖీలు చేపట్టింది.

ఈ తనిఖీల్లో భాగంగా ఉదయం సుమారు 09.30 గంటల సమయంలో సూర్యాపేట వైపు నుండి హైదరాబాద్ వైపు వస్తున్న గ్రీన్ కలర్ అశోక్ లేలాండ్ లారీ నంబర్ న్యూ-38-ఖీ-3447 అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అడ్డగించారు. పోలీసులు తనిఖీ చేయబోతుండగా లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు వాహనం దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే అప్రమత్తమైన పోలీసులు వారిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

తదుపరి లారీ వెనుక భాగాన్ని తనిఖీ చేయగా నాలుగు పెద్ద ప్లాస్టిక్ బస్తాలు కనిపించాయి. వాటిని తెరిచి చూడగా బ్రౌన్ కలర్ టేప్‌తో ప్యాకింగ్ చేసిన గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. క్లూస్ టీమ్ సిబ్బంది పరీక్షించగా అవి గంజాయి అని నిర్ధారించారు. మొత్తం 103 ప్యాకెట్లు ఉండగా ఒక్కో ప్యాకెట్ సుమారు ఒక కేజీ బరువు కలిగి ఉన్నట్లు గుర్తించారు. మొత్తం గంజాయి బరువు సుమారు 104.5కేజీలు.

అరెస్టు చేసిన నిందితులు

1). పరంవిర్ సింగ్ ఏ లంబు, తండ్రి లేట్ ఇక్బాల్ సింగ్, వయస్సు 42 సంవత్సరాలు, వృత్తి లారీ డ్రైవర్, నివాసం భోర్ క్యాంప్, వార్డ్ నం.1, సత్వరి, జమ్మూ.

2). షా అలం పర్వేష్ ఆలం అన్సారి, తండ్రి పర్వేష్ ఆలం అన్సారి, వయస్సు 37 సంవత్సరాలు, వృత్తి పెయింటింగ్ పని, నివాసం మదన్‌పూర్, న్యూ ధోబిఘాట్, ముంబాయి, మహారాష్ట్ర.

3) బిక్రం సింగ్ నివాసం సత్వరి, జమ్మూ (పరారీలో )

4) ఫరూక్ ఏ రాజు భాయి నివాసం ముంబాయి (పరారీలో )

5) భావు ఏ కేదర్ ప్రధాన్ నివాసం గంజం జిల్లా, ఒడిస్సా రాష్ట్రం (పరారీలో )

విచారణలో నిందితులు కీలక విషయాలు వెల్లడించారు. పరంవిర్ సింగ్ లారీ డ్రైవర్ గా పని చేస్తున్న క్రమంలో జమ్మూకు చెందిన బిక్రం సింగ్ అనే వ్యక్తి ద్వారా ముంబైకి చెందిన ఫరూక్ ఏ రాజాభాయ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఫరూక్ ఆధ్వర్యంలో ఒడిశా రాష్ట్రంలోని గంజం జిల్లా భిష్మాపూర్ అడవుల్లో భావు ఏ కేదర్ ప్రధాన్ అనే వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి, ముంబైకు తరలించే అక్రమ వ్యాపారం జరుగుతోందని ఒప్పుకున్నారు.

ఫరూక్ గతంలో జమ్మూలో దొంగతనం కేసులో అరెస్టై జైలుకు వెళ్లినట్లు, అక్కడే చీటింగ్ కేసులో ఉన్న ఫరూక్‌తో పరిచయం ఉన్న షా అలం ను, పరంవిర్ సింగ్ కు పరిచయం చేస్తాడు.సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గతంలో రెండు సార్లు ఒడిశా అడవుల నుండి గంజాయి రవాణా చేసినట్లు ఒప్పుకున్నారు. ప్రతి ట్రిప్పుకు తనకు రూ.50,000 చొప్పున ఇచ్చేవారని తెలిపారు.ఈసారి పెద్ద మొత్తంలో గంజాయి రవాణా చేస్తే రూ.1 లక్ష ఇస్తామని చెప్పడంతో తాము అంగీకరించినట్లు వెల్లడించారు.

తేది 04-05-2026న నాగ్‌పూర్ వద్ద ఒడిశా రాష్ట్రంలోని గంజం జిల్లా భిష్మగిరి అడవులకు వెళ్లి భావు ఏ కేదర్ ప్రధాన్ అనే వ్యక్తి వద్ద నుండి గంజాయి తీసుకుని గంజాయిని నాలుగు బస్తాల్లో నింపి లారీ వెనుక భాగంలో దాచిపెట్టి, పోలీసుల తనిఖీలకు చిక్కకుండా అడవుల్లో ఆగుతూ విశాఖపట్నం, రాజమండ్రి, ఖమ్మం, సూర్యాపేట మీదుగా హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న సమయంలో కేతేపల్లి పోలీసులకు కొర్లపాడు టోల్ గేటు వద్ద చిక్కినట్లు వెల్లడించారు.

స్వాధీనం చేసుకున్న వివరాలు.

1) 104.5 కేజీల గంజాయి

2) అశోక్ లేలాండ్ లారీ నంబర్ న్యూ-38-ఖీ-3447

3) రెండు మొబైల్ ఫోన్ స్వాధీనం.

ఈ కేసులో పరారీలో ఉన్న ముఠా ప్రధాన సూత్రధారులుగా భావిస్తున్న ఫరూక్ ఏ రాజు భాయి, బిక్రం సింగ్, భావు ఏ కేదర్ ప్రధాన్ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోంది. అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, "మాదకద్రవ్యాల అక్రమ రవాణా యువత భవిష్యత్తును నాశనం చేస్తోంది. జిల్లాలో డ్రగ్స్ మాఫియాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. అక్రమ మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

ఈ కేసును నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నకిరేకల్ సీఐ హరిబాబు ఆధ్వర్యంలో నిందితులను చాకచక్యంగా భారీ మొత్తంలో గంజాయిని పట్టుబడి చేసిన కేతపల్లి ఎస్సై సతీష్, పోలీస్ సిబ్బంది బి వెంకటేశ్వర్లు, బి. వెంకట కృష్ణ, స్వామి, వెంకన్న, బాసిత్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# గంజాయి ముఠా అరెస్ట్..




## 300 గ్రాముల గంజాయి, రెండు బైకులు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం - నల్లగొండ డీఎస్పీ శ్రీ కె. శివరాం రెడ్డి

నల్గొండ టౌన్ మే 9 (వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, అక్రమంగా గంజాయి విక్రయాలు నిర్వహిస్తున్న గంజాయి ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. నిందితుల వద్ద నుండి సుమారు రూ.3 లక్షల విలువైన 300 గ్రాముల గంజాయి, రెండు పల్సర్ మోటార్ సైకిళ్లు మరియు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఈ మేరకు నల్లగొండ II టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

నిందితుల వివరాలు:

1) మహమ్మద్ అబ్దుల్ నయీమ్ ఏ ముజీబ్, తండ్రి అలీం, వయస్సు 26 సంవత్సరాలు, వృత్తి వంట మాస్టర్, మునుగోడు గ్రామం ఐ మండలం నివాసి, ప్రస్తుతం హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్‌జీ కాలేజీ సమీపం, నల్లగొండ.

2) మహమ్మద్ సోహెల్, తండ్రి మహమ్మద్ సాబేర్, వయస్సు 23 సంవత్సరాలు, వృత్తి విద్యార్థి, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్‌జీ కాలేజీ సమీపం, నల్లగొండ.

3) షేక్ లతీఫ్, తండ్రి షరీఫ్, వయస్సు 24 సంవత్సరాలు, వృత్తి బైక్ మెకానిక్, శ్రీనగర్ కాలనీ, ఎన్‌జీ కాలేజీ వెనుక, నల్లగొండ.

పరారీలో ఉన్న నిందితుడు:

1) బంటు కార్తీక్, తండ్రి సైదులు, వయస్సు 25 సంవత్సరాలు, రవీంద్ర నగర్, నల్లగొండ నివాసి.

సంఘటన వివరాలు:

తేదీ 09-05-2026 న నల్లగొండ ×× టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై. సైదులు, కానిస్టేబుళ్లు ఎల్. బాలకోటి, ఎండీ. షకీల్‌లతో కలిసి హౌసింగ్ బోర్డు కాలనీలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. ఉదయం సుమారు 07.00 గంటల సమయంలో నాలుగు మంది వ్యక్తులు రెండు బైకులపై అక్కడ అనుమానాస్పదంగా నిలబడి ఉండగా, వారిని విచారించేందుకు ప్రయత్నించగా పారిపోవడానికి యత్నించారు. వెంటనే పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి అక్కడి నుండి పరారయ్యాడు.

పోలీసుల విచారణలో పరారీలో ఉన్న బంటు కార్తీక్ అనే వ్యక్తి గంజాయిని ఇతర ప్రాంతాల నుండి కొనుగోలు చేసి వీరికి సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. నిందితులు స్వయంగా గంజాయి సేవించడమే కాకుండా, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కో ప్యాకెట్‌ను రూ.500లకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. ఈ క్రమంలో గంజాయి విక్రయాల కోసం హౌసింగ్ బోర్డు కాలనీకి వచ్చిన సమయంలో పోలీసులు వారిని పట్టుకున్నారు.

పరారీలో ఉన్న బంటు కార్తీక్‌పై గతంలో అనేక క్రిమినల్ కేసులు నమోదై ఉండగా, నల్లగొండ ×× టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిపై రౌడీషీట్ కూడా కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న సొత్తు:

1) 300 గ్రాముల గంజాయి

2)రెండు పల్సర్ మోటార్ సైకిళ్లు

3) రెండు సెల్‌ఫోన్లు

గత చరిత్ర: నిందితుడు-1 మహమ్మద్ అబ్దుల్ నయీమ్ ఏ ముజీబ్ పై గతంలో హైదరాబాద్ మంగళహాట్ పోలీస్ స్టేషన్‌లో -ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఈ కేసులో పట్టుబడిన ముగ్గురు నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నల్లగొండ II టౌన్ సీఐ ఎస్. రాఘవరావు ఆధ్వర్యంలో, ఎస్ఐ వై. సైదులు మరియు సిబ్బంది ఎల్. బాలకోటి, ఎండీ. షకీల్‌లు ఛేదించగా, జిల్లా ఎస్పీ వారిని అభినందించారు.

## నెక్నంపూర్, మణికొండలో నీటి కష్టాలపై 'వాక్ ఫర్ వాటర్'

**- మే 17న జలమండలి కార్యాలయ ముట్టడికి కార్తీక్ రెడ్డి పిలుపు**

**- కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేసిన బీఆర్ఎస్ నాయకులు**

మైలర్ దేవ్ పల్లి,మే 09 ( వార్త వేదిక సూర్య ) :



మణికొండ మరియు నెక్నంపూర్ మున్సిపల్ డివిజన్లలో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిని నిరసిస్తూ, ప్రజల గొంతుకగా నిలిచేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "వాక్ ఫర్ వాటర్" పేరుతో భారీ శాంతియుత ప్రదర్శన చేపట్టనున్నట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు శనివారం నాడు కార్యక్రమ అధికారిక పోస్టర్‌ను పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. అడుగంటుతున్న జలాలు - అస్తవ్యస్తమైన ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మణికొండ, నెక్నంపూర్ పరిధుల్లో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో పడిపోయాయని, మరోవైపు జలమండలి ద్వారా అందాల్సిన పైప్ లైన్ తాగునీటి సరఫరా కూడా అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సరఫరా లేనప్పటికీ, ప్రజలపై భారీ నీటి బిల్లుల భారం వేయడం దురదృష్టకరమని వారు విమర్శించారు. 17వ తేదీ (ఆదివారం) సాయంత్రం 4:30 గంటలకు నెక్నంపూర్ చింత చెట్టు (బటర్ ఫ్లై కూడలి) నుండి ఈ పాదయాత్ర ప్రారంభమవుతుంది. అక్కడి నుండి మర్రిచెట్టు కూడలిలోని జలమండలి కార్యాలయం వరకు శాంతియుతంగా నిరసన తెలుపుతూ భారీ ఎత్తున తరలివెళ్లనున్నట్లు తెలిపారు. నీరు అనేది ప్రతి జీవికి ప్రాథమిక అవసరమని, ఈ సమస్య పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. ముఖ్యంగా భారీ బిల్లులతో ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ, నెక్నంపూర్ డివిజన్ల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ సభను విజయవంతం చేయండి: వై. శ్రీధర్ పిలుపు

**- నేడు రాష్ట్రానికి నరేంద్ర మోదీ రాక.. రూ. 7,823 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ.. బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం**

మైలర్ దేవ్ పల్లి, మే 09 ( వార్త వేదిక సూర్య ) :
వికసిత భారత నిర్మాణమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి యజ్ఞంలో తెలంగాణ ప్రజలు భాగస్వాములు కావాలని బీజేపీ నేత, గోల్కొండ మరియు గోశామహల్ నియోజకవర్గాల ఇంచార్జ్ వై. శ్రీధర్ పిలుపునిచ్చారు. మే 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనను పురస్కరిం చుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిం చనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వై. శ్రీధర్ మాట్లాడుతూ.. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్న మోదీకి ఘనస్వాగతం పలకాలని కోరారు. రాష్ట్రానికి రూ. 7,823 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను కానుకగా ఇవ్వబోతున్నారని, ఇది తెలంగాణ ప్రగతిలో మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. జహీరాబాద్ స్మార్ట్ సిటీ, పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రాజెక్టుల వల్ల వేలాది మంది యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గత పన్నెండేళ్లుగా మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి వెచ్చించిన నిధులు రాష్ట్ర రూపురేఖలను మార్చేశాయని గుర్తుచేశారు. గోల్కొండ, గోశామహల్ నియోజకవర్గాల నుండి కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రధాని సభను జయప్రదం చేయాలని వై. శ్రీధర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## క్రైస్తవుల సంక్షేమానికి పెద్దపీట వేయాలి

**- ప్రభుత్వానికి రాజేంద్రనగర్ పాస్టర్ల విజ్ఞప్తి**

**- హెచ్ ఎం డి ఎ పరిధిలో శ్మశాన వాటికలకు 40 ఎకరాలు కేటాయించాలని డిమాండ్**

మైలర్ దేవ్ పల్లి, మే 09 ( వార్త వేదిక సూర్య ) :



క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, వారి సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ప్రాంత పాస్టర్లు, సంఘ నాయకులు కోరారు. శనివారం రాజేంద్రనగర్ శివరాంపల్లిలో నిర్వహించిన అసెంబ్లీ స్థాయి క్రైస్తవ క్లెర్జీ మరియు సంఘ నాయకుల సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. మైనారిటీల అభివృద్ధిలో భాగంగా క్రైస్తవులకు ప్రభుత్వ పథకాల్లో సముచిత వాటా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో క్రైస్తవ విద్యార్థులకు అడ్మిషన్ల సంఖ్యను పెంచాలన్నారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే క్రైస్తవ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏటా 100 మందికి రూ. 20 లక్షల చొప్పున 'సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్' మంజూరు చేయాలని కోరారు. అలాగే యువతకు ఉపాధి కల్పించేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో క్రైస్తవులకు శ్మశాన వాటికల కొరత తీవ్రంగా ఉందని, అంత్యక్రియల సమయంలో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. నగరానికి నాలుగు వైపులా (తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ) దిశల్లో ఒక్కో చోట కనీసం 10 ఎకరాల చొప్పున భూమిని కేటాయిం చాలని కోరారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని నిర్ణయించారు. చర్చిల నిర్మాణం, పునరుద్ధరణ పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి. క్రిస్మస్ వేడుకల నిర్వహణకు ప్రభుత్వం ఇచ్చే నిధులను పెంచాలి. ఆర్థిక స్వావలంబన కోసం క్రైస్తవ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవ మైనారిటీల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నామని, తమ సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి వెన్నంటి ఉంటామని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని పలువురు పాస్టర్లు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభా వికాసానికి విద్యా వారోత్సవాలు

**- రాజేంద్రనగర్ మండలంలో వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు**

**- ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం: మండల విద్యా అధికారి శంకర్ రాథోడ్**



మైలర్ దేవ్ పల్లి, మే 09 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ మండలంలో విద్యా రంగ అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభా ప్రోత్సాహం లక్ష్యంగా స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు విద్యా వారోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కె. శంకర్ రాథోడ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడం, తల్లిదండ్రులు--ప్రజాప్రతినిధుల్లో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారోత్సవాల్లో ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 11వ తేదీన ఫౌండేషన్ డే కార్యక్రమాలతో వారోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 12వ తేదీన పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక రివిజన్ తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. 13వ తేదీన నియోజకవర్గ స్థాయిలో పాఠశాలల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదలపై సర్పంచ్‌లు మరియు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 14వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేరికల పెంపుపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. 15వ తేదీన విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు గ్రంథాలయ నిర్వహణ కార్యక్రమాలు, 16వ తేదీన విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసే ఆర్ట్స్ అండ్ కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. చివరిదైన 17వ తేదీన విద్యార్థుల విజయోత్సవాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించనున్నట్లు తెలిపారు. విద్యా వారోత్సవాలను విజయవంతం చేసేందుకు మండలంలోని ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ భాగస్వామ్యం కావాలని ఎంఈఓ కె. శంకర్ రాథోడ్ విజ్ఞప్తి చేశారు.

# నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**సాబాద విజయ్ కుమార్ పిలుపు**

**రూ. 7,823 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**పరేడ్ గ్రౌండ్స్ సభకు భారీగా తరలిరావాలి**



మైలర్ దేవ్ పల్లి, మే 09 ( వార్త వేదిక సూర్య ) :
దేశం కోసం మోడీ.. మోడీ కోసం మనం అనే నినాదంతో, వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ మే 10న తెలంగాణకు రానున్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్న ప్రధాని పర్యటనను చారిత్రాత్మక విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయ కార్యదర్శి సాబాద విజయ్ కుమార్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని భారీ వరాలు అందించనున్నారు. సుమారు 7,823 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేయడంతో పాటు, పూర్తయిన మరికొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతకు ఈ నిధులే నిదర్శనమని విజయ్ కుమార్ పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బిజెపి తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభలో మోడీ గారు తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆపరేషన్ సింధూర్, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్న ప్రధానికి ఘనస్వాగతం పలకడానికి పార్టీ శ్రేణులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. వికసిత భారత్‌లో తెలంగాణ భాగస్వామ్యం అత్యంత కీలకం. ప్రధాని మోడీ గారిపై ఉన్న కృతజ్ఞతతో రంగారెడ్డి జిల్లా ప్రజలు, సకల జనులు పెద్ద ఎత్తున ఈ బహిరంగ సభకు తరలిరావాలి" అని సాబాద విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అభివృద్ధి ఆకాంక్షను దేశానికి చాటి చెప్పేందుకు ఈ సభ ఒక వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు.

# పరేడ్ గ్రౌండ్స్ సభకు భారీగా తరలిరావాలి




**తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపు**

**మైలార్‌దేవ్‌పల్లిలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం**

మైలర్ దేవ్ పల్లి, మే 09 ( వార్త వేదిక సూర్య ) :
భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి తెలంగాణకు వస్తున్న సందర్భంగా, వారికి ఘన స్వాగతం పలకాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న బహిరంగ సభను చారిత్రాత్మక విజయవంతం చేయాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల నుండి భారీ ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 30 బస్సులు, 150 కార్లు సిద్ధం చేయడం జరిగింది. సుమారు 3000 మందికి పైగా కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. కార్యకర్తలు, నాయకులు నిర్ణీత సమయానికి వాహనాల వద్దకు చేరుకుని సభకు బయలుదేరాలని సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం పురోగమిస్తోంది. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన మన ప్రాంతానికి రావడం మనందరికీ గర్వకారణం. ఈ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, బబ్లూ, ఎల్.వి. రెడ్డి, పృథ్వీరాజ్, బొల్ల రామకృష్ణ, కృష్ణ జయంతి, అంజమ్మ, ఎండీ షకీల్, సురేష్ మరియు ఇతర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఛలో పరేడ్ గ్రౌండ్ కార్యక్రమానికి తరలిరావాలి : మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 09(వార్త వేదిక సూర్య)
సికింద్రాబాద్ నియోజకవర్గం పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం జరగబోయే ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పిలుపునిచ్చారు. శనివారం డివిజన్ పరిధిలో పర్యటించి గడప గడపకు తిరుగుతూ కమ్యూనిటీ హెడ్స్, అసోసియేషన్ సభ్యులకు ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగ్య, సంగీత, వర్షా, రాహుల్, గణేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్లపై స్టంట్లు చేస్తే కటకటాలే: ఆరుగురు యువకుల అరెస్ట్

మైలర్ దేవ్ పల్లి, మే 09 ( వార్త వేదిక సూర్య ) :









నగర రోడ్లపై అతివేగంతో దూసుకెళ్తూ, ప్రమాదకర విన్యాసాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న పోకిరీలపై హైదరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. అత్తాపూర్--ఆరంఘర్ ప్రధాన రహదారిపై బైక్ స్టంట్లు చేస్తూ హల్‌చల్ చేసిన ఆరుగురు యువకులను టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. గత రాత్రి అత్తాపూర్ నుంచి ఆరంఘర్ వెళ్లే ప్రధాన రహదారిపై కొందరు యువకులు స్కూటీలపై ప్రమాదకరంగా స్టంట్లు చేశారు. మిగతా వాహనదారులను ఇబ్బంది పెడుతూ, ప్రాణాలకు తెగించి వారు చేసిన ఈ విన్యాసాల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై స్థానికులు మరియు వాహనదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత రాత్రి అత్తాపూర్ నుంచి ఆరంఘర్ వెళ్లే ప్రధాన రహదారిపై కొందరు యువకులు స్కూటీలపై ప్రమాదకరంగా స్టంట్లు చేశారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వీడియోల ఆధారంగా రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్ పోలీసులు, నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు,

ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.రోడ్లు విన్యాసాలు చేయడానికి కాదు, ప్రయాణించడానికి. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి స్టంట్లు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని పోలీసులు హెచ్చరించారు. ఎక్కడైనా ర్యాష్ రైడింగ్ లేదా ప్రమాదకర డ్రైవింగ్ కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా వాట్సాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# హైదర్ షాకోట్ 'సహకార' చైర్మన్‌గా రాందాస్ ముదిరాజ్ కొనసాగింపు

## - హైకోర్టు తీర్పుతో వెలువడిన ఉత్తర్వులు.. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన చైర్మన్

మైలర్ దేవ్ పల్లి, మే 09 ( వార్త వేదిక సూర్య ) :

సహకార సంఘాల చైర్మన్ల పదవీ కాలం పొడిగింపుపై హైకోర్టు వెలువ రించిన చారిత్రాత్మక తీర్పుతో గందరగోళానికి తెరపడింది. ఈ తీర్పు నేపథ్యంలో హైదర్ షాకోట్ సహకార సంఘం చైర్మన్‌గా రాందాస్ ముదిరాజ్ తన పదవిలో కొనసాగనున్నారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన పదవీ బాధ్యతల కొనసాగింపు పత్రాన్ని అందుకున్నారు. పదవీ బాధ్యతల పత్రాన్ని పొందిన అనంతరం రాందాస్ ముదిరాజ్ తన అనుచరులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. సంఘం బలోపేతానికి, రైతులకు అండగా ఉండాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. అనంతరం రాందాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. న్యాయస్థానం తీర్పుతో రైతులకు సేవ చేసే అవకాశం మళ్లీ లభించింది. ముఖ్యంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా, వారికి అవసరమైన రుణాలు, విత్తనాలు మరియు ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటాం. మాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ పారిశుద్ధ కార్మికురాలు కుటుంబానికి వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆర్థిక సహాయం.

హైదరాబాద్ సిటీ ఇంచార్జ్, శివ కుమార్, మే 9, వార్తవేదిక సూర్య



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏదులాబాద్ డివిజన్, ఎదులబాద్ గ్రామానికి చెందిన మాజీ పరిశుద్ధ కార్మికురాలు కూరం లక్ష్మమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో, వైయస్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ రెడ్డి ట్రస్ట్ తరఫున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని బీజేపీ నాయకుల చేతుల మీదుగా ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామానికి ఎనలేని సేవలు అందించిన కూరం లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి పార్టీ మరియు ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పూలు భాస్కర్ గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ గాయారూ రాజేష్, శ్రవణ్ కుమార్, సంకు మల్లేష్, పూస వెంకటేష్, గట్టగళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయంత్రం 6:30 వరకు రిజిస్ట్రేషన్లు

**పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పనివేళలు పొడిగించిన ప్రభుత్వం**
**భూముల మార్కెట్ విలువల పెంపుపై భయాన్ని సొమ్ము చేసుకునేందుకు స్కెచ్**

హైదరాబాద్ ( వార్త వేదిక సూర్య )

రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువల పెంపు భయంతో ప్రజల నుంచి వస్తున్న డిమాండ్‌ను సొమ్ము చేసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని అమలుచేస్తున్నది. ప్రజల నుంచి అందినకాడికి దోచుకునేందుకు రిజిస్ట్రేషన్ కార్యాలయాలు సాయంత్రం 6.30 గంటల వరకు పనిచేయాలని ఆదేశించింది. గతంలో రోజూ ఎన్ని రిజిస్ట్రేషన్లయినా సునాయాసంగా పూర్తిచేసిన సబ్‌రిజిస్ట్రార్లకు ప్రభుత్వం కళ్లెం వేసింది. ఒక్కో కార్యాలయంలో రోజువారీ స్లాట్లను 54కే పరిమితం చేసి ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలను దూరం చేసింది. దీంతో ప్రజలు తమ స్లాట్ సమయంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చి పనులు పూర్తి చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. జఠ్ఎ డ ూశీఝ్ఱశ్రీ +బఱఐవం

కానీ, రాష్ట్ర రాబడిని పెంచుకోవాలన్న లక్ష్యంతో త్వరలో భూముల మార్కెట్ విలువలను పెంచబోతున్నట్టు ఇటీవల లీకులు ఇచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నది. మార్కెట్ విలువల పెంపు భయంతో ముందస్తు రిజిస్ట్రేషన్ల కోసం పోటెత్తుతున్న ప్రజల సౌలభ్యం కోసం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పనివేళలను పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. రద్దీ అధికంగా ఉండే చంపాపేట, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట, మహేశ్వరం, ఫరూక్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్‌బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్లగొండ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పనివేళలను ఉదయం 9.30 సాయంత్రం 6.30 గంటల వరకు పొడిగించాలని నిర్ణయించామని, ఈ నిర్ణయం ఈ నెల 12 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి





## -జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, మే 9 ( వార్త వేదిక సూర్య ) :

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలి ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున ప్రతి ఉద్యోగి స్వీయ గణన తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యా వారోత్సవాలను ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే సెన్సస్ కార్యక్రమంపై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పూర్తి స్థాయి దిశానిర్దేశం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మోడీ, రాహుల్ చెప్పండి.. బండి కుమారుడిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు?

హైదరాబాద్ ( వార్త వేదిక సూర్య )



కేంద్రమంత్రి బండి సంజయ్ కొడుకుపైన నమోదైన ఫోక్సో కేసుపై భారత రాష్ట్ర సమితి కేటీఆర్ తీవ్రస్వరంతో స్పందించారు. బాధితురాలపై ఉల్టా కేసు పెట్టడంపై మండిపడిన ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పైనా పలు ప్రశ్నలు సంధించారు. ఆ బాధిత బాలిక పరిస్థితి, ఆమె కుటుంబంపై జరుగుతున్న వేధింపులపై తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేశారు కేటీఆర్. నరేంద్ర మోదీని ఉద్దేశించి.. మీ 'బేటీ బచావో' కేవలం ఒక నినాదమేనా? కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై మీరు ఎలాంటి చర్య తీసుకోబోతున్నారు? మంత్రి తనయుడు కాబట్టి అతడికి మినహాయింపు ఉంటుందా? బండి సంజయ్ ఎప్పుడు రాజీనామా చేస్తారు? ఆయనను మంత్రివర్గం నుండి ఎప్పుడు బర్తరఫ్ చేస్తారు? అని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. అంతేకాదు అధికారంలోని కాంగ్రెస్‌ను కూడా కేటీఆర్ వదల్లేదు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని ఆయన సూటిగా ప్రశ్నించారు. 'తెలంగాణలో మీ పార్టీ ఎలాంటి 'జంగిల్ రాజ్' నడుపుతోంది? ఒక మైనర్ బాలిక అన్ని ఆధారాలతో వచ్చినప్పుడు పోలీస్ శాఖ అత్యంత వేగంగా ఎందుకు స్పందించలేదు? కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఇతర/ూజుూ నేరస్తుల మాదిరిగానే కేసు నమోదు చేసి ఎందుకు విచారణ జరపడం లేదు? మైనర్ బాలికపైనే ఎదురు కేసు ఎందుకు పెట్టారు? ఉన్నావ్ కేసులో మాదిరిగా.. రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి బాధితురాలికి, ఆమె కుటుంబానికి అండగా నిలబడతారా? ఉన్నావ్ తరహా ఉద్యమం తెలంగాణ బాధితులకు వర్తించదా? భారతీయ జనతా పార్టీకి తెలంగాణ కాంగ్రెస్ ఒక ఫ్రాంచైజీలా పనిచేస్తోందా? ఒక మైనర్ బాలిక గౌరవం విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ఒక అపవిత్రమైన, అసహ్యకరమైన ఒప్పందానికి వచ్చాయా?' అని కేటీఆర్ రెండు జాతీయ పార్టీలను కడిగిపారేశారు. జఠ్ఎ డ ూశీఝ్ఱశ్రీ +బఱఐవం 'ఓ 17 ఏళ్ల అత్యాచార బాధితురాలు, ఆమె కుటుంబం ఒక FIR నమోదు చేయించుకోవడానికే మూడు నెలలకు పైగా ఎందుకు పోరాడాల్సి వస్తోంది? అని కేటీఆర్ ప్రశ్నించారు. మనం ఎంతటి దుర్భరమైన, భయంకరమైన నరకంలో జీవిస్తున్నామో ఆ కుటుంబం కష్టం చూస్తే అర్థమవుతుంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలిని, ఆమె కుటుంబాన్ని నేరస్థుల్లా చూస్తూ ఎందుకు వేధిస్తున్నారు? ఆ మైనర్ బాలిక రెండుసార్లు ఆత్మహత్యాయత్నం చేసింది. న్యాయం కోసం వారు మూడు నెలలుగా తిరుగుతున్నారు. ఇప్పుడు మీరు ఆమెనే నిందిస్తున్నారు? ఏ నిబంధన ప్రకారం తెలంగాణ పోలీసులు ఒక మైనర్ బాలికపై హనీ-ట్రాప్, వసూళ్ల కేసు నమోదు చేశారు? మన మహిళల గౌరవం కోసం గతంలో అణచివేతదారులతో, ప్రభుత్వాలతో పోరాడాం. ఆడబిడ్డల రక్షణ కోసం అవసరమైతే మరో మిలియన్ సార్లు మళ్ళీ పోరాడుతాం' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# మోడీ సభ నుంచి బండి సంజయ్ ఔట్..!

హైదరాబాద్ ( వార్త వేదిక సూర్య )



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే సభకు బండి దూరమయ్యారు. బీజేపీ పెద్దలు, స్థానిక నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ కార్యక్రమంలో ఎంపీకి చోటు దక్కలేదు. మోడీ సభకు ఆహ్వానితుల జాబితాలో బండి పేరు లేదు. ఎందుకంటే.. బండి సంజయ్ కుమారుడు పోక్సో కేసులో ఇరుక్కోవడమే ప్రధాన కారణమని తెలుస్తోంది. ఒకవేళ కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి అయిన బండి సంజయ్‌ను సభకు ఆహ్వానిస్తే అభాసుపాలవ్వడం తప్పదని భావించి బీజేపీ నాయకత్వం ఆయనను పక్కన పెట్టేశారనే వార్తలు వినిపిస్తున్నాయి. తెలంగాణ బీజేపీలో తన మార్క్ రాజకీయం నడిపే బండి సంజయ్‌కు దిమ్మతిరిగే షాక్. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సభలో ఎన్నో గొప్పలు చెప్పాలని కలలు కన్న బండి అనూహ్యంగా సభకు దూర మయ్యారు. కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు నమోద్వడంతో ఆహ్వానితుల జాబితాలో ఆయనకు చోటు దక్కలేదు.

**వీళ్లకే ఆహ్వానం**

ప్రధాని సభకు గవర్నర్ ప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర పెట్రోలియం మంత్రి హర్షదీప్ సింగ్ పూరీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ సురేశ్ గోపీ, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను మాత్రమే ఆహ్వానించారు. ఆదివారం సికింద్రాబార్ పరేడ్ గ్రౌండ్‌లో సాయంత్రం 4 గంటల నుంచి మొదలవ్వనుంది.

**బలవంతంగా మద్యం తాగించి**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడి నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి నిన్న అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

# హైడ్రా కమిషనర్‌కు కోర్టు ధికరణ నోటీసు

## జూన్ 9న వ్యక్తిగతంగా హాజరుకావాలన్న హైకోర్టు

హైదరాబాద్ ( వార్త వేదిక సూర్య )



రెండు ఇండ్ల స్థలాలను స్వాధీనం చేసుకొని అక్కడ ఏర్పాటుచేసిన బహిరంగ నోటీసును 48 గంటల్లో తొలగించాలన్న ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు హైకోర్టు ధికరణ నోటీసులు జారీచేసింది. నోటీసులు జారీ చేసినా బోర్డును తొలగించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టు ధికరణకు ఎందుకు పాల్పడ్డారో జూన్ 9న జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. మేడ్చల్ మలాజిగిరి జిల్లాలోని సూరారం గ్రామంలో సర్వే నం.105లో రెండు ప్లాట్లను స్వాధీనం చేసుకున్న హైడ్రా అకడ బహిరంగ నోటీసును ఏర్పాటుచేసింది. ఆ నోటీసును 48 గంటల్లోగా తొలగించాలంటూ హైకోర్టు గ తంలో ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకపోవడంపై కోర్టు ధికరణ పిటిషన్ దాఖలైంది. దీనిపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టారు. గతంలో నోటీసులు జారీ చేసినప్పటికీ పిటిషనర్ల స్థలంలో బోర్డు తొలగించలేదని, దీనిపై హైడ్రా కౌం టర్ దాఖలు చేయలేదని తప్పుపట్టారు.

ఉద్దేశపూర్వకంగా కోర్టు ధికరణ

మేడ్చల్ మలాజిగిరి జిల్లాలోని సూరారం గ్రామంలో సర్వే నం.105లో తమ రెండు ప్లాట్లను హైడ్రా స్వాధీనం చేసుకోవడాన్ని జితేంద్ర మరొకరు హైకోర్టులో సవాలు చేశారు. ఈ వివాదాస్పద స్థలానికి సంబంధించి కింది కోర్టు జారీచేసిన ఇంజంక్షన్ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని స్వాధీనం చేసుకొని బోర్డులు ఏర్పాటు చేయడాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఆ బోర్డులను 48 గంటల్లో తొలగించాలని గత నెల 13న మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. కాగా, కోర్టు ఉత్తర్వులను హైడ్రా అమలు చేయలేదంటూ జితేంద్ర ఇతరులు కోర్టు ధికరణ పిటిషన్ దాఖలు చేశారు. వారి తరఫున సీనియర్ న్యాయవాది విద్యాసాగర్‌రావు వాదనలు వినిపిస్తూ.. కోర్టు ఆదేశాలు జారీ చేసిన తర్వాత కూడా పిటిషనర్ల స్థలంలోని బోర్డులను హైడ్రా తొలగించలేదని చెప్పారు. హైడ్రా కమిషనర్ ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఉత్తర్వులను అమలు చేయడం లేదని అన్నారు. తెలంగాణ వార్తలు

కౌంటర్ కూడా వేయని హైడ్రా

వాదనలపై స్పందించిన హైకోర్టు.. పిటిషనర్లు సమర్పించిన ఫొటోలను పరిశీలించిన తరువాత గత ఉత్తర్వులను హైడ్రా అమలు చేయలేదనే నిర్ణయానికి వచ్చింది. హైడ్రా తన చర్యను సమర్థించుకునే తీరులో మెయిన్ పిటిషన్‌లో స్టేటస్ రిపోర్టు కూడా సమర్పించలేదని తప్పుపట్టింది. కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదని ఆక్షేపించింది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉద్దేశపూర్వకంగా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చింది. ఈ నేపథ్యంలో కోర్టు ధికరణ పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నట్టు ప్రకటించింది. మెయిన్ పిటిషన్, కోర్టు ధికరణ పిటిషన్లను కలిపి వచ్చే నెల 9న విచారిస్తామని ప్రకటించింది.



# భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం...

**భారీగా హెచ్చతగ్గులున్న ధరలను క్రమబద్ధీకరించాలని సూచన**

**పని వేళలను సవరించాలన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచన**

వార్త వేధిక సూర్య

తెలంగాణలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పనివేళలు సవరించాలని కూడా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట, సరూర్ నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, షాద్ నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు పని వేళలను 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఈ 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవసరమైతే మరింత సమయాన్ని పెంచుతామని తెలిపారు.

ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ల రద్దీ పెరిగిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను గుర్తించి, అవసరానికి అనుగుణంగా అదనపు సమయాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహసీల్దార్ కార్యాలయాలను సమన్వయం చేసుకోవాలని మంత్రి అన్నారు.

# అందుకే విజయ్‌కి మద్దతు ఇచ్చాము: వీసీకే చీఫ్

'విజయ్ సారథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు మేము అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాము. అంతేకాకుండా, తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించకుండా ఈ నిర్ణయం తీసుకున్నాము. ప్రభుత్వ ఏర్పాటుకు మాత్రమే మేము మద్దతు ఇస్తున్నాము' అని తిరుమావళవన్ చెప్పారు.

తమ కూటమి భాగస్వామి, డీఎంకే అధినేత స్టాలిన్‌కు కూడా టీవీకేకు మద్దతు ఇవ్వబోతున్నట్టు ముందే చెప్పానని ఆయన అన్నారు. ఆయన అభినందనలు తెలిపారని అన్నారు. టీవీకేకు మద్దతు ఇచ్చేందుకు ఎలాంటి షరతులు విధించలేదని కూడా అన్నారు. విజయ్ తనను కలిసేందుకు వస్తానన్నా తాను వారించానని తెలిపారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో కలుసుకుందామని చెప్పానని అన్నారు. దీర్ఘకాలిక రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని లెఫ్ట్ పార్టీలతో చర్చించి సమిష్టిగా ఈ నిర్ణయం తీసుకున్నామని కూడా ఆయన చెప్పారు. 'ముందు వాళ్లు మద్దతు ప్రకటించారు. ఆ తరువాత మేము కొంత చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నాము' అని అన్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకేతో పాటు ఐయూఎమ్ఎల్ కూడా విజయ్‌కు మద్దతు పలికిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో విజయ్ 120 మంది ఎమ్మెల్యే మద్దతు లేఖలతో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు, లెఫ్ట్ పార్టీల నలుగురు ఎమ్మెల్యేలు, వీసీకే, ఐయూఎమ్ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేల చొప్పున విజయ్‌కు మద్దతు ఇచ్చారు. టీవీకే పార్టీలో 107 మంది ఎమ్మెల్యేలు ఉండటంతో విజయ్‌కు మొత్తం 120 మంది ఎమ్మెల్యేల మద్దతు లభించింది. ఆదివారం మధ్యాహ్నం ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది.

# జనగణనలో ఓబీసీలను లెక్కించాలి

**బీసీ గణన కోసమే నా పోరాటం**

**ప్రభుత్వం దిగొచ్చేదాకా ఆపబోను**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వీహెచ్**

**బాగ్ అంబర్‌పేటలోని తన నివాసంలో నిరాహార దీక్ష**




అంబర్‌పేట, మే 9: వార్త వేధిక సూర్య

'కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న జనగణనలో ఓబీసీలనూ లెక్కించాలి. బీసీ గణన కోసమే నా పోరాటం. ప్రభు త్వం దిగొచ్చేదాకా పోరాటం ఆపబోను' అని మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వీ హనుమంతరావు స్పష్టంచేశారు. బీసీ గణన చేపట్టాలనే ప్రధాన డిమాండ్‌తో శనివారం హైదరాబాద్ బాగ్ అంబర్‌పేటలోని తన నివాసం వద్ద ఆయన ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు న్యాయం జరుగాలంటే జనగణనలో బీసీ జనాబా లెక్కించాలని పలుమార్లు ప్రధానికి లేఖలు రాసినా స్పందన రాలేదని తెలిపారు. అందుకే తాను ఆమరణ దీక్ష చేపట్టినట్టు తెలిపారు. బీసీల అభ్యున్నతి కోసం చేపట్టిన ఈ పోరాటాన్ని కేంద్రం దిగొచ్చే వరకు ఆపబోనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్‌లో ఎస్సీ, ఎస్టీల కాలమ్ ఉన్నాయని, ఓబీసీల కాలం లేదని తెలిపారు. దేశంలోని 140 కోట్ల జనాభాలో 60 కోట్ల మంది బీసీలు ఉ న్నారని, తెలంగాణలో 56 శాతం ఉన్న ట్టు ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. ఇప్పుడు బీసీగణన చేయకుంటే వందేండ్ల వరకు బీసీలకు న్యాయం జరుగదని ఆందోళన వ్యక్తంచేశారు.

రాజ్యాంగపర రిజర్వేషన్లు కావాలి : సిరికొండ, శ్రీనివాస్‌గౌడ్

ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బీసీలకూ రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. వీహెచ్ ఆమరణ దీక్షకు మద్దతు ప్రకటించిన అనంతరం వారు మాట్లాడారు. బీసీలకు జరుగుతున్న అన్యాయం, అవమానం సహించలేనిదని పేర్కొన్నారు. బీసీలవి గొంతెమ్మ కోర్కెలు కావని, రాజ్యాంగంలో కల్పించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులేనని చెప్పారు. వాటిని అమలు చేయాల్సిన పాలకులు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. బీజేపీ డీఎన్ఏలోనే బీసీలపై తీవ్ర వ్యతిరేకత ఉన్నదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు.

ప్రధాని రాక సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నల్లజెండాలు, నల్ల రిబ్బన్లతో ఎక్కడికక్కడ ప్రజాస్వామ్యబద్ధంగా బీసీలు నిరసన ర్యాలీలు, రాస్తారోకోలు చేయాలని పిలుపునిచ్చామని తెలిపారు. బీసీల కులగణన చేస్తామని హైదరాబాద్ సభలో ప్రధాని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, రాజ్‌ఠాకూర్, ఎమ్మెల్సీలు కోదండరామ్, తీన్మార్ మల్లన్న, కన్వీనర్లు ధనలక్ష్మి, కే వెంకటేశ్, సంతోష్, నాయకులు గుజ్జ కృష్ణ, మేకపోతుల నరేందర్‌గౌడ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోతరోహిత్ ముదిరాజ్, అంజన్‌బాబు, సంజీవ్ ముదిరాజ్, రాజీవ్‌రెడ్డి, రాజేశ్ అగర్వాల్, ఆర్ లక్ష్మణ్‌యాదవ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీల నిరసన ర్యాలీలు ; ఓబీసీ గణనపై ప్రధాని తేల్చాలి:జాజుల

ఓబీసీ గణన అంశంలో కేంద్రం నిర్లక్ష్యానికి నిరసనగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా బీసీలు నిరసన ర్యాలీలు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఓబీసీ గణన చేపట్టే అంశంపై హైదరాబాద్ సభలో ప్రధాని మోదీ స్పష్టంచేయాలని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన చేపడుతామని గతంలో కేంద్ర క్యాబినెట్‌లో నిర్ణయించారని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత తొలి విడత జనగణన సర్వేలో బీసీ వివరాలను సేకరించడం లేదని, దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పర్యటనకు విచ్చేస్తున్న ప్రధాని మోదీ తాము సంధించిన పది ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఎలక్ట్రోలైట్స్ తాగుతున్నారా?!

మనిషి అద్భుతాల కోసం చాలా చోట్లే తిరుగుతాడు... చాలా విషయాలే శోధిస్తాడు. మంచిదే! కానీ ప్రకృతిలోనే అన్నిటికంటే గొప్ప అద్భుతం మన శరీరం అన్న విషయాన్ని మాత్రం గుర్తించడు. ఇంత అరుదైంది కాబట్టే.. విశ్వమంతా వెతికినా మనిషిలాంటి పరిపూర్ణమైన జీవి ఎక్కడా కనిపించలేదు.

దేవుడున్నాడా, లేడా అన్న సందేహం పక్కన పెడితే.. ఆయన ఉన్నా కూడా తను సృష్టించిన వాటిలో పరిపూర్ణమైనదీ, అద్భుతమైనదీ మానవ శరీరమేనేమో! కంటిచూపు నుంచి కాలిగోరు వరకూ మన ఒంట్లో అణువణువూ కోట్ల సంవత్సరాలుగా పరిణామం చెందిన తీరే ఓ మహత్తు. కాకపోతే మనిషి మనసుకి ఓ సమస్య ఉంది. అయాచితంగా లభించే దేనికీ అది విలువ ఇవ్వదు. అలా గాలి, నీరు, మట్టి... లాగే మన శరీరాన్ని కూడా చులకనగానే తీసుకుంటుంది.

శరీరం కూడా నిజంగా మన మీద జాలితో చాలానే సహిస్తుంది. కానీ, అది తట్టుకోలేని సందర్భంలో మాత్రం గట్టిగా హెచ్చరిస్తుంది. ఎండాకాలంలో వినిపించే అలాంటి ఓ హెచ్చరిక శరీరం నుంచి వస్తుంది.

మనం తీసుకునే ఆహారం పోషకాలుగా మారుతుందన్నది తెలిసిన విషయమే. కానీ, జీవక్రియలన్నీ సాగాలంటే, పోషకాలు ఒక్కటే ఉంటే సరిపోదు కదా. ప్రతి అవయవానికీ ఓ నిర్దుష్టమైన పని ఉంటుంది. మెదడు నాడీ వ్యవస్థ ద్వారా శరీరం మొత్తానికి సంకేతాలు ఇస్తుంది, గుండె లయబద్ధంగా కొట్టుకుంటుంది, కండరాలు కదులుతుంటాయి.. ఇదంతా కూడా చిన్నపాటి విద్యుత్ ప్రకంపనల ద్వారానే జరుగుతుంది. ఆ శక్తిని అందించే రసాయనాలే ఎలక్ట్రోలైట్స్. కొన్ని ఖనిజాలు ద్రవంలో కరిగిపోయినప్పుడు విద్యుత్ ప్రసరిస్తాయి. ఉదాహరణకు ఉప్పు శాస్త్రీయ నామం సోడియం క్లోరైడ్ కానీ అదే ఉప్పును నీటిలో కరిగించేస్తే సోడియం, క్లోరైడ్‌గా విడిపోతుంది. ఈ రెండింట్లో ఒకటి ధనాత్మకం (పాజిటివ్) అయితే రెండోది రుణాత్మకం (నెగెటివ్) అవుతాయి. సహజంగానే ఈ భిన్నధృవాల మధ్య విద్యుత్ జనిస్తుంది.

మన శరీరంలో ఉన్నదే 60 శాతం నీరు కదా. అందులో కలిసిన ఖనిజాలే శరీరాన్ని నడిపిస్తాయి. ఏ వ్యవస్థ ఎలా ఉండాలో నిర్ణయి-ంస్తాయి. సోడియం, పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, క్లోరైడ్, బైకార్బోనేట్, ఫాస్పేట్ మన ఒంట్లో ఉండే ముఖ్యమైన ఎలక్ట్రోలైట్స్.

**ఇలా కోల్పోతాం!**

మన తీసుకునే రోజువారీ ఆహారంలో ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగానే లభిస్తాయి. ఒకవేళ వాటి సరఫరా కాస్త తగ్గినా, శరీరం ఎలాగోలా నెట్టుకొస్తుంది. తీవ్రమైన కిడ్నీ, లివర్ వ్యాధులు ఉన్నప్పుడు ఎలక్ట్రోలైట్స్ సమస్య వస్తుంది. కొన్ని రోజువారీ సందర్భాల్లో కూడా ఈ ఎలక్ట్రోలైట్స్ స్థాయి ఒక్కసారిగా పడిపోవచ్చు. అప్పుడు మాత్రం ఒక్కసారిగా బతుకుబండిని బోల్తా కొట్టించేస్తుంది. అలాంటి కొన్ని పరిస్థితులు ఇవి!

ఎలక్ట్రోలైట్స్ శరీర ద్రవాల్లో కలిసి ఉంటాయి కాబట్టి.. సహజంగానే వాంతులు, విరేచనాల రూపంలో ఒంట్లో నీటి శాతం ఒక్కసారిగా తగ్గిపోయినప్పుడు వాటి శాతం కూడా పడిపోతుంది.

జ్వరం, తీవ్రంగా కాలిన గాయాలు లాంటి సందర్భాల్లో కూడా ఒంట్లో నీరు ఆవిరైపోవడంతో ఎలక్ట్రోలైట్స్ తగ్గుతాయి.

కీమోథెరపీ మందుల నుంచి మలబద్ధకానికి వాడే మందుల వరకూ కొన్ని మెడిసిన్స్ ఎలక్ట్రోలైట్స్‌ని తోడేస్తాయి. ఉదాహరణకు.. ఒంట్లో అధిక సోడియంను మూత్రం ద్వారా పంపి రక్తపోటును అదుపు చేసే మందులను డైయురెటిక్స్ అంటారు. బీపీని గమనించుకోకుండా వీటిని వాడేస్తే ఒంట్లో ఉండాల్సిన సోడియంను కూడా మూత్రం ద్వారా పంపేయగలవు.

అతిగా వ్యాయామం చేసినప్పుడు తగినంత నీరు, పోషకాలు తీసుకోకపోవడం వల్ల చెమట రూపంలో ఎలక్ట్రోలైట్స్ నష్టపోతాం. ఎండల్లో తిరిగినా ఇదే ప్రమాదం.

మంచినీరు తీసుకోకపోవడమే కాదు... అతిగా నీరు తాగడమూ ఒక్కోసారి మంచిది కాదు. మూత్రం ఒక్క నీరుగానే పోదు కదా. దాంతో పాటు ఒంట్లో ఉన్న లవణాలనూ లాక్కు వెళ్తుంది. అలా సోడియం లాంటి కీలకమైన ఎలక్ట్రోలైట్స్ తగ్గిపోవచ్చు.

**ఇవీ లక్షణాలు!**

ఎలక్ట్రోలైట్స్ స్థాయి తీవ్రంగా పడిపోయినప్పుడు తరచూ కనిపించే లక్షణాలు ఇవి..

అయోమయం, చిరాకు, వికారం.

మలబద్ధకం లేదా వాంతులు, విరేచనాలు.

విపరీతమైన నీరసానికి తోడుగా తలతిరుగుడు, తలనొప్పి.

అతివేగంగా కానీ.. లయబద్ధత లేకుండా కొట్టుకునే గుండె (ఖతీ-తీష్త్రవ్ష్త్రఎఖు)

కండరాలు నొప్పిగాను బలహీనంగానూ ఉండటం, పటుత్వం లేకపోవడం, తిమ్మిర్లు!

వీటిలో అన్ని లక్షణాలూ కనిపించితీరాలని లేదు. ఈ లక్షణాలు ఉంటే కచ్చితంగా అది ఎలక్ట్రోలైట్ సమస్య అనుకోవడానికీ లేదు. కానీ, వాటిని అశ్రద్ధ మాత్రం చేయకూడదు. మరీ ముఖ్యంగా ఓ రోజు కనిపించిన లక్షణం క్రమంగా బలపడుతుంటే. ఉదాహరణకు ఓ రోజు కాస్త నలతగా ఉంది అంటే అర్థం చేసుకోవచ్చు. కానీ, క్రమంగా మాట తడబడటం, తూలిపోవడం.. లాంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటే వెంటనే వైద్యుడికి చూపించాలి. మరీ ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, దీర్ఘకాలికంగా మందులు వాడుతున్నవారి విషయంలో అశ్రద్ధ పనికిరాదు.

**ఆదమరిస్తే ఆపద!**

చాలామంది ఎలక్ట్రోలైట్స్ లోపించిన లక్షణాలను తేలికగా తీసుకుంటారు. అదే సర్దుకుంటుందిలే అనే భావనతో వైద్యుడిని సంప్రదించరు లేదా సొంత వైద్యంతో సరిపెట్టుకుంటారు. కానీ, అతిచిన్నగా తోచే ఈ సమస్య ప్రాణాంతకం కావచ్చు. మరీ ముఖ్యంగా కొన్ని సందర్భాల్లో ఒంట్లో కీలకమైన ఎలక్ట్రోలైట్స్ లోపించడం వల్ల ఒంట్లో ద్రవాలు అదుపులో ఉండవు. ఫలితంగా వాంతులు, విరేచనాలు, మూత్రం రూపంలో మరిన్ని ఎలక్ట్రోలైట్స్ కోల్పోతాం. వీటి ప్రాథమిక లక్షణాలను దాటేస్తే కోమా, గుండెపోటు, ఫిట్స్, మెదడు శాశ్వతంగా దెబ్బతినడం లాంటి సమస్యలు వస్తాయి. మరణం సంభవించవచ్చు లేదా జీవచ్ఛవంలా మారిపోవచ్చు.

**ఎక్కువైనా కష్టమే!**

ఎలక్ట్రొలైట్స్‌లో ఏదన్నా తగ్గితే అది హైపోగా పేర్కొంటారు. హైపోనాట్రీమియా (సోడియం), హైపోకాలమియా (పొటాషియం).. ఇలా! అయితే అవి ఎక్కువైనా కూడా కష్టమే. ఆ స్థితిని హైపర్ అంటారు. కొద్దిగా మోతాదు మించిన ఎలక్ట్రోలైట్స్ సాధారణంగా మూత్రం లేదా చెమట రూపంలో బయటపడిపోతాయి. కానీ, మరీ పరిమితులు దాటితే మాత్రం... అవి కూడా ప్రమాదంగా మారతాయి. ఎలక్ట్రోలైట్స్ తగ్గినప్పుడు ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో, పెరుగుదలలో కూడా ఇంచుమించు అవే లక్షణాలు ఉంటాయి. వాటికి తోడు విపరీతమైన దాహం (సోడియం ఎక్కువైతే), కీళ్ల నొప్పులు (క్యాల్షియం ఎక్కువైతే), ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది (అధిక మెగ్నీషియం).. లాంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని పట్టించుకోకపోతే ప్రాణాంతకం అవుతాయి.

**ఏం చేయాలి?**

ఎలక్ట్రోలైట్స్ తక్కువున్నాయా, ఎక్కువా.. లేక వేరే సమస్యల వల్ల ఆ లక్షణాలు కనిపిస్తున్నాయా అని నిర్ధరించడం వైద్యుడి పని. కానీ వాంతులు, విరేచనాలు, ఎండలో తిరగడం, వ్యాయామం, జ్వరం.. లాంటి సందర్భాల్లో ఈ లక్షణాలు కనిపించినప్పుడు అది ఎలక్ట్రోలైట్స్ క్షీణత వల్లే అని మనకే అర్థమైపోతుంది. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పక ఉపయోగపడాయి.

ఉప్పు, చక్కెర ఉండే ాాా ద్రావకాన్ని ఇంట్లోనే తయారుచేసుకోవచ్చు. చాలా సులువైన, ఖర్చులేని చిట్కా ఇది. అందుకే వాంతులు, విరేచనాల సమయంలో వైద్యులు తప్పకుండా ఈ పద్ధతి సూచిస్తారు.

ఇప్పుడంటే ఎండాకాలం కోలాలతోనే గడిచిపోతున్నది. వాటివల్ల దాహం తీరదు సరికదా.. సరికొత్త సమస్యలు వస్తాయి. ఒకప్పుడిలా ఉండేది కాదు. ఎండన పడి ఇంట్లోకి రాగానే నిమ్మరసం, పల్చటి మజ్జిగ, కొబ్బరి నీళ్లు ఇచ్చేవాళ్లు. ఎలక్ట్రోలైట్స్‌కి ఇవి అమృతమే!

ఎండాకాలంలో దొరికే నారింజ, పుచ్చకాయలు, మామిడిలో ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి.

నిస్సత్తువగా అనిపించగానే అశ్రద్ధ చేయకుండా తగినంత నీరు, ఆహారం, నిద్ర ఉండేలాగా చూసుకోవాలి.

ఎండాకాలంలో ఈ ఎలక్ట్రోలైట్స్ సమస్య తీవ్రంగా ఉంటుంది. ఎండ వేడికి ఒంట్లో నీరు ఆవిరైపోతూ ఉంటుంది. ఇక బయట తిరిగితే చెమటతో మరింత నీటిని కోల్పోతాం. వడదెబ్బ కారణంగానో, ఫుడ్ పాయిజనింగ్ వల్లో వాంతులు, విరేచనాలు ఎండాకాలంలోనే ఎక్కువ. మరీ ముఖ్యంగా సున్నితంగా ఉండే పిల్లలు, రోగనిరోధక శక్తి తగ్గిపోయిన వృద్ధులు వీటి బారిన పడతారు. కాబట్టి రాకుండా అప్రమత్తంగా ఉండటం, లక్షణం కనిపించగానే తగిన చిట్కాలు పాటించడం, పరిస్థితి ఏమాత్రం చేయి దాటుతున్నా వైద్యుడిని సంప్రదించడం తప్పనిసరి!

**ప్రతిదానికీ ఓ ప్రత్యేకత! సోడియం**

మన శరీరంలో ఎక్కువగా కనిపించే ఎలక్ట్రోలైట్ సోడియం. మన ఒంట్లోని ద్రవాల స్థాయిని శాసించేది ఇదే! సోడియం స్థాయి పెరిగితే ప్లాస్మా స్థాయి పెరుగుతుంది. ధమనుల మీద ఒత్తిడి పెరుగుతుంది. దీర్ఘకాలికంగా అధిక రక్తపోటుకు దారితీస్తుంది. కణాలకు పోషకాలు అందేందుకు కూడా సోడియమే కీలకం.

**పొటాషియం**

మన శరీరంలో కణాలకు రెండు ఎలక్ట్రోలైట్లు కీలకం. సోడియం, పొటాషియం. ఓ కణంలో ఈ రెండింటి నిష్పత్తి తేడా వస్తే సమస్యే. పొటాషియం గుండె వేగాన్ని కూడా నియంత్రిస్తుంది. పొటాషియం హెచ్చుతగ్గులు నేరుగా గుండె మీద పనిచేస్తాయి. కండారాల కదలికకు, నాడీవ్యవస్థకు సాయపడుతుంది.

**క్యాల్షియం**

పళ్లు, ఎముకలకు ఈ క్యాల్షియం ఎంత అవసరమో తెలిసిందే. రక్తం గడ్డకట్టడంలోనూ దీనిదే ముఖ్య పాత్ర. పొటాషియంలాగానే క్యాల్షియం కూడా గుండె, నాడీవ్యవస్థ, కండరాల పనితీరుకు చాలా కీలకం. హార్మోన్ల ఉత్పత్తిలో క్యాల్షియం అవసరం చాలా ఉంటుంది.

**మెగ్నీషియం**

ఇది దాదాపు 300 జీవక్రియలకు సాయపడుతుందని అంచనా. ఇతర ఎలక్ట్రోలైట్స్ లాగే గుండె, కండరాలు, నాడీవ్యవస్థకు సాయపడటంతో పాటు క్యాల్షియం, పొటాషియంలు కణాలకు అందేలా చూస్తుంది. అంతేకాదు! కణాలకు అందే పోషకాలు శక్తిగా మారేందుకు మెగ్నీషియం కీలకం. దీన్నే ాూ ంఎత్ష్త్రవంఱం అంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే మెగ్నీషియం లేకపోతే మన డీఎన్ఏ కుప్పకూలిపోతుంది. కణవిభజనే ఆగిపోతుంది.

**క్లోరైడ్**

శరీరంలోకి ఉప్పు చేరగానే అది సోడియం, ఇంకా క్లోరైడ్ అనే రెండు ఎలక్ట్రోలైట్స్‌గా మారుతుంది. క్లోరైడ్ కూడా సోడియంలాగానే ఒంట్లో ద్రవాల స్థాయిని నియంత్రించడంతో పాటు.. రక్తంలో ఆక్సిజన్ ప్రసారానికి తోడ్పడుతుంది. అంతేకాదు! మన రక్తంలోని ఆమ్ల-క్షార నిష్పత్తిని (ౄష్త్ర) నియంత్రిస్తుంది. 7.357.45 మధ్య ఉండాల్సిన ఈ ౄష్త్ర స్థాయిలో ఏమాత్రం మార్పు వచ్చినా అనర్థమే.

ఈ అయిదు కాకుండా ఫాస్పేట్, బైకార్బొనేట్ అనే మరో రెండు ముఖ్యమైన ఎలక్ట్రోలైట్స్ కూడా ఉన్నాయి. కణాల శక్తికి ఫాస్పేట్ సాయపడితే, జీవక్రియలకు అండగా బైకార్బొనేట్ నిలుస్తుంది.

**వీటిలో ఎక్కువ!**

సమతుల ఆహారంతో పాటు ఏ కాలంలో దొరికే పళ్లు, కూరలు అప్పుడు తీసుకోవడంతో ఎలక్ట్రోలైట్స్ స్థిరంగా ఉంటాయి. అయితే కొన్ని పదార్థాల్లో వీటి శాతం సమృద్ధిగా ఉంటుంది.

అరటిపండులో పొటాషియం, మెగ్నీషియం చాలా ఎక్కువ. అందుకే ఆటగాళ్లు కండరాలు పట్టేసే సమస్య (క్రాంప్స్) రాకుండా ఉండటానికి ఆట మధ్యలో వీటిని తీసుకుంటారు. ఇందులోని చక్కెర తక్షణ శక్తిని కూడా ఇస్తుంది.

మొక్క తన జీవం కోసం నేల నుంచి ఖనిజాలను గ్రహించి వాటిని ఆకుల్లో దాచుకుంటుంది.

అందుకే ఆకుకూరల్లో ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా లభిస్తాయి. మరీ ముఖ్యంగా పాలకూరలాంటి పదార్థాల్లో మెగ్నీషియం, పొటాషియం తదితర ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి.

భారతీయుల్లో చాలామంది జీవనశైలి పొద్దున పాలతో మొదలై రాత్రికి పెరుగుతో పూర్తవుతుంది. అది మంచిదే! పాలపదార్థాల్లో క్యాల్షియం ఉంటుందని ఎలాగూ తెలుసు. వాటితో పాటు పొటాషియం, పాస్ఫరస్, మెగ్నీషియం కూడా ఉంటాయి.

ఇవే కాదు! పప్పు దినుసులు, బాదం పప్పులు, నారింజ, దానిమ్మ, కోడిగుడ్లు, మాంసం, ఊరగాయలు, టామాటాలు, ముడిబియ్యం, తేనె.. ఇలా చాలా ఆహారాల్లో ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. అందుకే సమతుల ఆహారం తీసుకున్నప్పుడు వాటికి లోటు రాదు.

# సాదా బైనామా భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

**- రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్**



**మోత్కూరు, మే 09 ( వార్త వేదిక సూర్య);** గత ప్రభుత్వ హయాంలో సాదా బైనామా క్రింద భూమి పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్న రైతులకు ప్రస్తుత ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి ద్వారా వెంటనే పట్టాలు ఇవ్వాలని రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోత్కూరు లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి నుండి సాగులో ఉన్న భూములకు కూడా నేటికి పట్టా హక్కులు లేకపోవడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనామా ధరఖాస్తులను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆశలు చూపిస్తూ కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో వందల ఎకరాలు సాగులో ఉన్నప్పటికీ రైతులకు హక్కులు లేవన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు వరి దాన్యాన్ని కళ్లాలో పోసి కొనుగోలు కోసం పడిగాపులు పడుతున్నారని, ఇదే అదునుగా బావించిన మిల్లర్లు తాలు తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తున్నారని అన్నారు. ధాన్యం దోపిడీని వెంటనే అరికట్టి కొనుగోలు వేగవతం చేసి మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు.

# గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలి

**- టి.జ్యోతి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు**




**వలిగొండ:మే 9 (వార్తావేదిక సూర్య):** దేశంలో రాష్ట్రాలకు ప్రధాన సూత్రధారులుగా వ్యవహరించవలసిన గవర్నర్లు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్లుగా మారుతున్నారని వెంటనే గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి డిమాండ్ చేశారు. శనివారం రోజున వలిగొండ మండలం నాగారం గ్రామంలో ప్రైవేట్ పంక్షన్ హాల్ లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య నాయకత్వ స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూగవర్నర్లు ప్రధానంగా ప్రతిపక్షాలు ఉన్నటువంటి ప్రభుత్వాలను వేధించడం సకాలంలో అనుమతులు ఇవ్వకపోవడం రాష్ట్రాల హక్కులను తొక్కి పట్టేయడం ఈ రకంగా ప్రతిపక్ష ప్రభుత్వాలను వేధించడమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసే విధంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని వారు అన్నారు. తమిళనాడు ప్రజలు మెజార్టీగా విజయ్ ప్రభుత్వానికి మద్దతి ఇచ్చి అట్టి పార్టీకి 100 సీట్ల పైన గెలిపిస్తే అక్కడ ప్రభుత్వాన్ని ఆహ్వానించకుండా గవర్నర్ బిజెపి కనుసన్నల్లోనే మెలుగుతూ ఆ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని బలనిరూపణ చేసుకోమని అనడం అనేది సరైంది కాదు బలనిరూపణ అనేది శాసనసభలో జరగాల్సిన విషయం తప్ప గవర్నర్ రాజభవనంలో జరిగే విషయం కాదు అని వారు అన్నారు. గవర్నర్ల వ్యవస్థ కేరళ వామపక్ష ప్రభుత్వం ఉన్నప్పుడు కావచ్చు ప్రస్తుత తమిళనాడు కావచ్చు గతంలో బెంగాల్ ఎక్కడైనా కూడా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ వ్యవహరించిన తీరు కావచ్చు ఈరకంగా గవర్నర్ల వ్యవస్థ ప్రజాస్వామ్యాన్ని ఆటంకగా మారిందని అలాగే దీని వల్ల పెద్ద ఉపయోగం కూడా ఏమి లేదు కాబట్టి గవర్నర్ల వ్యవస్థలు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ తెలంగాణ రాష్ట్ర హక్కులను తమ గుప్పిట్లో పెట్టుకుని రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలు గమనించా రని భవిష్యత్తులో అయినా బిజెపి ప్రభుత్వానికి ఏజెంట్గా మారిన గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలని వారు అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం జిల్లా కమిటి సభ్యులు సిర్పంగి స్వామి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నరసింహ మాయ కృష్ణ మద్దెల రాజయ్య, గడ్డం వెంకటేష్, గణపతి రెడ్డి,సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సంగు రవీందర్, మేక అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం




**సంగారెడ్డి, మే 9 (వార్త వేదిక సూర్య) :** రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ఆస్పత్రి ఎండి స్వామి గౌడ్ అన్నారు. శనివారం ఆస్పత్రి ఆవరణలో స్వామి గౌడ్ బర్త్ డే సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ శిబిరంలో 120 మంది రక్త దాతలు దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సీఈవో సంతోష్ గౌడ్ ఆసుపత్రి యాజమాన్యం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిరసన తెలుపుతున్న ఏఐవైఎఫ్ నాయకులు

- ఏటా 2 కోట్ల ఉద్యోగాలు హామీ ఏమైంది, తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు ఎక్కడ?
- మోడీ ప్రభుత్వ కార్పొరేట్ రాజకీయాల అసలు ముఖం
- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని మోడీ కి బహిరంగ లేఖ విడుదల




**యాదగిరిగుట్ట మే 9 (వార్త వేదిక సూర్య) :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో పదేళ్లుగా తెలంగాణ ప్రజలకు, యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు మళ్లీ కొత్త హామీలతో ప్రజలను మోసం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అందుకే రేపు తెలంగాణకు వస్తున్న మోదీకి యాదగిరి గుట్టలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) బహిరంగ లేఖ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ ఒకవైపు దేశ యువతకు నరేంద్ర మోడీ 2014 ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం "2 కోట్ల ఉద్యోగాలు" సృష్టిస్తామని హామీ ఇచ్చారు. అయితే అధికారిక గణాంకాలు, నిరుద్యోగ సమస్య, ఖాళీ ప్రభుత్వ పోస్టులు, పెరుగుతున్న కాంట్రాక్టు విధానం నేపథ్యంలో ఆ హామీ పూర్తిగా ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. అదే విధంగా తెలంగాణకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ? 2014 విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన ప్రధాన హామీలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని ఏఐవైఎఫ్ విమర్శ చేస్తున్నదన్నారు. దీనిలో ప్రధానంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ లేదు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లేదు, ఐటి, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయాల పూర్తి స్థాయి అభివృద్ధి లేదు, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా లేదు, తెలంగాణ యువతకు భారీ ఉపాధి అవకాశాలు లేవు,తెలంగాణ ప్రజల భావోద్వేగాలను ఉపయోగించుకుని రాజకీయ లాభాలు పొందడం తప్ప కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి చేసిందేమీ లేదని ఏఐవైఎం ఆరోపిస్తున్నదన్నారు . భారత రైల్వేలో "సిబ్బంది హేతుబద్ధీకరణ" 2026--27" పేరుతో 29,608 పోస్టులను తగ్గించే నిర్ణయం తీసుకోవడం దారుణమని ఏఐవైఎఫ్ ఖండిస్తోందన్నారు . దేశ యువత భవిష్యత్తుతో, తెలంగాణ ప్రజల ఆశయాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలు ఆడితే ఏఐవైఎఫ్ ఊరుకోదని హెచ్చరిస్తున్నామన్నారు. ప్రజా వ్యతిరేక, యువత వ్యతిరేక విధానాలను ఉపసంహరించకపోతే ఆందోళనలు, నిరసనలు, ముట్టడులు తీవ్రతరం చేస్తామనిప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్, అనంతుల నరసింహ, బండ రామచందర్, తాడూరి వెంకటేష్, మహమ్మద్ వాజిద్ పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**- రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి**



**మోత్కూరు, మే 09 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు శాఖా గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి అన్నారు. శనివారం శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన పాలక వర్గం నూతన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ. స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో మోత్కూరు గ్రంథాలయన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పాఠకుల సంఖ్యను నూతన సభ్యత్వాల నమోదు ద్వారా పెంచాలన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ తోడ్పాటుతో పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ అందుబాటులోకి తెస్తామన్నారు. వేసవి సెలవుల్లో తల్లి దండ్రులు తమ పిల్లల్ని గ్రంథాలయంలో గడిపేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయం చైర్మెన్ కోమటి మత్స్యగిరి మాట్లాడుతూ. త్వరలో పాఠశాల విద్యార్థుల కోసం ప్రారంభం కానున్న గ్రంథాలయంలో ఒక రోజు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాలక వర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైర్మెన్ పోచం బిక్షపతి, కార్యదర్శి జంగ నాగయ్య,కోశాదికారి కప్పే యాకేష్,సహాయ కార్యదర్శి సాదుల యాదగిరి స్వామి, ప్రచార కార్యదర్శి పోలోజు శేఖరాచారి, డైరెక్టర్లు ప్రశాంత్ రెడ్డి, ఎం. డి రఫీ, రేణుకుంట్ల ప్రణతి, చేపూరి బిక్షపతి, గుగ్గిళ్ల రాజు లను జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ బొల్లెపల్లి వెంకటయ్య, సీనియర్ జర్నలిస్టులు ఎస్.ఎన్.చారి, కాగితాల నర్సిరెడ్డి, జి. ప. ఉ.ప ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు, స్థానికులు బయ్యని రాజు,మోత్కూరి బ్రహ్మ చారి, కారుపోతుల శ్రీనివాస్, లెంకల వేణు, లైబ్రరీ ఇంచార్జి చిలకమర్రి బాబుచారి తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా 3వ మహాసభలు జయప్రదం చేయండి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ కళాకారులకు పిలుపు**



**యాదగిరిగుట్ట మే 9 (వార్త వేదిక సూర్య) :** తెలంగాణ ప్రజానాట్యమండలి మహాసభ మండలంలోని మర్రిగూడెం గ్రామంలో మీసాల దాసు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజానాట్య మండలి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పాటలు రచించి ప్రజాపాటలుగా ప్రజలను చైతన్యం చేయడం కొరకు ఆలపించే టువంటి సంస్థ. తెలంగాణ ప్రజానాట్యమండలి భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం జరిగినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బండి యాదగిరి, సుద్దాల హనుమంతులాంటి ఎంతోమంది కవులు పాటలను రాసి, నాడు అణి చి వేతకు గురవుతున్నటువంటి ప్రజలను, పాటల ద్వారా చైతన్యపరిచి నాటి పోరాటంలో పాల్గొనే విధంగా చేసినటువంటి చరిత్ర ప్రజానాట్యమండలి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ ఏర్పాటు కొరకు తమ శక్తి వంచన లేకుండా అనేక పాటలను ప్రజలకు అందించి ప్రజలను చైతన్యవంతులుగా చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర ప్రజానాట్యమండలి పోషించిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలో ఉన్నటువంటి అనేక రకాల కళాకారులు ప్రాచీన కళలను బయటికి తీసుకురావడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని అదేవిధంగా అన్ని రంగాలలో ఉన్న కళాకారులు అందరికీ గుర్తింపు కార్డు ఇచ్చి వారందరికీ కూడా పెన్షన్ మంజూరు చేయాలని, ప్రాచీన కలలను నేటి సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం నిర్వహించేటువంటి ప్రజా కలలను ప్రభుత్వం కూడా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 20వ తేదీన ఆలేరు పట్టణంలో తెలంగాణ ప్రజానాట్య మండలి 3వ మహాసభ నిర్వహించబోతున్నామని ఈ యొక్క మహాసభను జయప్రదం చేయడం కొరకు జిల్లాలో ఉన్నటువంటి కళాకారులంతా కూడా పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కలేపల్లి మహేందర్, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షురాలు ఇంజ హేమలత, బోదాసు స్వామి, నాతగాని కిష్టమ్మ, గడ్డం యాదమ్మ, అంజమ్మ అనురాధ, కన్నాయి మనోహర, చందన, వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

**దేవాలయ సమస్యలను పరిష్కరించి**
**ప్రతిష్టకు భంగం కలగకుండా చర్యలు తీసుకోండి.**
**స్థానికులైన వర్తక సంఘం బాధితులను ఆదుకోండి...**




**యాదగిరిగుట్ట మే 9 (వార్త వేదిక సూర్య) :** దేవాలయంలో ఉన్నటువంటి 140 సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు నేతృత్వంలో ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. పునర్నిర్మాణంలో భాగంగా ప్రధాన ఆలయం పనులు తప్ప భక్తులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు సరిపడా ఏర్పాటు చేయలేదని తెలియజేశారు. అందువలన దేవాలయానికి వచ్చే భక్తులు కనీసం మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వాటన్నిటిని సిపిఐ బృందం ప్రత్యక్షంగా పరిశీలించి 140 సమస్యలను గుర్తించి వాటిని వినతిపత్రం రూపంలో తమ దృష్టికి తీసుకొస్తున్నామని అన్నారు. అట్టి సమస్యలలో సుమారు 100 సమస్యలు తక్షణమే పరిష్కారం చేయడానికి అవకాశం ఉంది అన్నారు. ముఖ్యంగా నిత్యం వేల సంఖ్యలో దేవాలయం కు వచ్చే భక్తులు బస చేయడం కోసం వసతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని కొండపైన, కొండ కింద ఉన్న ఖాళీ స్థలాల్లో వసతి గదుల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సమస్యలను దేవాలయ ఈఓ కు తెలియజేసినా, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, దేవాలయ విషయంలో తమరు స్పందించి భక్తులు పడుతున్న సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. గత కొన్ని నెలలుగా దేవాలయంలో కొంతమంది ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం చేస్తు, వస్తువుల దొంగతనాలకు పాలు పడుతున్నారు. ఈ సంఘటనల పైన చర్యలు లేకపోవడం వలన ఆలయ ప్రతిష్టకు భంగం కలుగుతుందని, అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా దేవాలయ పునర్ నిర్మాణంలో భాగంగా గతంలో స్థానికులకు కొండ పైన ఉన్నటువంటి 114 షాపులను తీసివేసి వారి జీవన ఉపాధి కొరకు గత ప్రభుత్వం వర్తక సంఘం పేరున కొన్ని షాపులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ కొన్ని షాపుల పైన 150 కుటుంబాలు ఉపాధి పొందుతున్నారు. కొంతమంది వ్యక్తులు జేఏసీ పేరుతో కావాలని అసత్యపు ప్రచారాలు చేస్తూ ఆ 150 కుటుంబాలు రోడ్ల మీద పడే ప్రయత్నం చేస్తున్నారని, వారు చెప్పేదానిలో వాస్తవాలు లేవని సిపిఐ పార్టీ గ్రహించడం జరిగింది. స్థానిక నిరుద్యోగులకు కొండపైన షాపులు టెండర్ వేయడం ద్వారా అందరికీ న్యాయం చేయలేమని, నిరుద్యోగులకు ఉపాధి కోసం ఉద్యోగం ఇవ్వడంతో పాటు నూతనంగా షాపులు పెంచి ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం స్థానికులకు కేటాయించిన షాపులను టెండర్లు వేయడం ద్వారా పూర్తిగా దానిపైన ఆధారపడిన స్థానికులకు ఉపాధి లేకుండా పోతుందని, వారి జీవన ఉపాధి దృష్టిలో పెట్టుకొని వారికి కేటాయించిన షాపులను నిబంధనల ప్రకారం వారికి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, మున్సిపల్ కౌన్సిలర్, కార్యదర్శి బబ్బురి శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, పేరబోయిన పెంటయ్య, ఆరే పుష్ప, పేరబోయిన బంగారి, అనంతుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 343
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
ఆదివారం,
మే 10, 2026

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**మోత్కూరు, మే 09 ( వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్,యాదమ్మ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని శనివారం మండలంలోని పాటిమట్ల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య వార్డు సభ్యులు మర్రి గణేష్,నాయకులు రాచకొండ ఇందూజ,మరి పరమేష్, కురిమేటి సాయి,చిప్పలపల్లి మహేష్,ఎల్లారెడ్డి,బండ బిక్షం, ఇటికాల ఎల్లమ్మ, సిరిపురం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి





**యాదగిరిగుట్ట మే 9 (వార్త వేదిక సూర్య) :** బిజెపి ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ విజయవంతం చేయాలని పట్టణం లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం హాజరయ్యారు. అనంతరం సమావేశంలో దాసరి మల్లేశం మాట్లాడుతూ దేశం లో 3 వ సారి బిజెపి అధికారం లోకి వచ్చాక మోడీ మన రాష్ట్రానికి రావడం తొలిసారి, భారతదేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా నిలబెట్టిన ఘనత మోడీకి చెందుతుంది. మొన్న జరిగినటువంటి ఎన్నికల్లో కూడా మోడీ మార్క్ రాజకీయం మరొకసారి బయటపడింది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి అన్ని రాష్ట్రాల్లో బిజెపి కావాలని అంటున్నారు. రాష్ట్రం లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలనే ఉద్దేశంతో మోడీ హైదరాబాదుకు వస్తున్నారు. కావున కుల,మత, ప్రాంతం, పార్టీ బేధం లేకుండా మోడీ సభకు హాజరుకావాలని పిలుపునిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ , మండల మాజీ అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం ,పట్టణ మాజీ అధ్యక్షుడు శ్యాంసుందర్ ,మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ , మందోజు నరేష్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ మహేష్, కార్యదర్శిలు ఆవుల సత్యనారాయణ ,దొమ్మట ప్రభాకర్ ,సీనియర్ నాయకులు బెలిదే అశోక్ , శంకర్ , నవీన్ , బోడ సురేష్ , బుచ్చిబాబు , బండి మహేష్ , ఆకుల దేవేందర్, రమేష్ , వంశీ, శ్రీనాథ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మరో 36రోజులు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

**- నేరుగా సమస్యలు పరిష్కరిస్తున్న అధికార యంత్రాంగం**

**- క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యంపై దృష్టి: కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం మే 9 వార్త వేదిక సూర్య :** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మొదలై నేటికి 63 రోజులు పూర్తయిందని కేఎల్ఆర్. తెలిపారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 99 రోజుల బృహత్తర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న పలు సంక్షేమ పథకాలతో పాటు అధికారులు క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ... వైద్య, విద్య, సాగు, పారిశుద్ధ్యం, రోడ్డు భద్రత, మహిళా సాధికారత పలు అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని అధికార యంత్రాంగాన్ని కొనియాడారు.ప్రజలు సైతం సమస్యలను నేరుగా గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సదస్సులో వివరిస్తున్నారని లక్ష్మారెడ్డి, చెప్పారు.మరో 36రోజుల పాటు కొనసాగే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా నేరు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాల ని తెలిపారు.

# వర్తక సంఘం రద్దు చేయడం అంటే ఒకరి పొట్ట కొట్టడమే..

**▸▸ ఉన్న దుకాణాలను కొనసాగిస్తూనే ▸▸ నిరుద్యోగులకు మరిన్ని దుకాణాలు వచ్చేలా కృషి చేద్దాం ▸▸ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి**



**యాదగిరిగుట్ట మే 9 (వార్త వేదిక సూర్య) :** దేవస్థానం కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేయడం అంటే ఉపాధి పొందుతున్న వారి పొట్ట కొట్టడమేనని, అలా కాకుండా ఉన్న దుకాణాలను కొనసాగిస్తూనే స్థానిక నిరుద్యోగ యువతకు అదనంగా దుకాణాలు వచ్చేలా దేవస్థానం వారితో, ప్రభుత్వంతో పోరాడుదాం అని బి ఆర్ ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేయాలని కొంతమంది నిరుద్యోగులు పోరాటం చేస్తున్నారని వర్తక సంఘాన్ని రద్దు చేయాలి అని కాకుండా ఉన్న దుకాణాలను కొనసాగిస్తూనే తమకు కూడా దుకాణాలను కేటాయించాలని వారు కోరాలని అన్నారు. అలా అయితే తమ మద్దతు కూడా ఉంటుందని అన్నారు. 114 దుకాణాలకు గాను ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 500 మంది ఉపాధి పొందుతున్నారని ఉన్నపలంగా వర్తక సంఘాన్ని రద్దుచేసి దుకాణాలను రద్దు చేయడం అంటే వారందరినీ రోడ్డున పడేయడమేనని అన్నారు. ఇది సరైనది కాదని అన్నారు. నిరుద్యోగులకు యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉద్యోగ, దుకాణాల ద్వారా వారికి ఉపాధి కల్పించేందుకు అందరం కృషి చేద్దామని అన్నారు. ఇప్పటికైనా దుకాణాలను వర్తక సంఘాన్ని రద్దు చేయాలని వారు చేసే ఆందోళనను విరమించుకోవాలని కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు ఆరే శ్రీధర్ గౌడ్ , కాంటే కార్ పవన్ కుమార్, ముక్కెర్ల సతీష్ యాదవ్, అంకం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు కాల్వల మరమ్మతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- ఈ.ఈ సత్యనారాయణ**



**మోత్కూరు, మే 09 ( వార్త వేదిక సూర్య):** చెరువుల పునరుద్ధరణ కాల్వల మరమ్మతులు, నీటి వనరుల సమర్థ వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తిరుమలగిరి డివిజన్ ఇరిగేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలంలోని పాటిమట్ల గ్రామంలోని రైతు వేదిక లో రైతు వారోత్సవం ఘనంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్మని పేర్కొన్నారు. బృందావన్ కాల్వ మరమ్మతుల కోసం రూ.1.42 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని, ప్రస్తుతం ఆ ఫైల్ సచివాలయంలో ఆర్థిక శాఖ పరిశీలన ఉందని పేర్కొన్నారు. తాగునీటి సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం నుండి పరిపాలన అనుమతులు వచ్చిన వెంటనే మరమ్మతులు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని కొండగడప చెక్ డ్యాం నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు. మండల పరిధిలోని చెరువులు కుంటలు ఎక్కడైనా మరమ్మతులు అవసరమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. రైతులు ఇచ్చిన నివేదికను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రైతుల సహకారంతో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపాతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తహశీల్దార్ పి. జ్యోతి, ఎంపీడీవో బాలాజీ, మండల ఇరిగేషన్ ఏఈ అఖిల్ ,పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు బండ రమ, అంతటి భగవంతు, పైళ్ల నర్సిరెడ్డి, బీసు వెంకటయ్య ప్రజా ప్రతినిధులు ,అధికారులు రైతులు పాల్గొన్నారు.

# కళాకారులందరికీ 5000 పెన్షన్ ఇవ్వాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**



**మోత్కూరు, మే 09 ( వార్త వేదిక సూర్య):** కళకళ కోసం కాదు.. కల ప్రజల కోసం ప్రజా చైతన్యం కోసమే కళా రంగం పుట్టుకొచ్చిందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు.శనివారం తెలంగాణ ప్రజానాట్యమండలి మండల మూడో మహాసభ స్థానిక కె.ఆర్. భవనంలో మండల ప్రజానాట్యమండలి నాయకులు బోడ సోమనర్సయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం విరోచిత తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో తెలంగాణ ప్రజలను ఆటపాటలతో ప్రజానాట్యమండలి కీలక పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు, మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన కళాకారులందరికి 5000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుశిపాక నర్సింహ్మా మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో సింధు, బాగోతం, యాక్షగానం,,పల్లె సిద్ధులు, బుర్రకథలు ,,డప్పు డోలు, కోలాటం భజన గంగిరెద్దులు జానపద కళాకారులను ఒకే వేదిక మీదికి తీసుకొచ్చామన్నారు.ఏళ్ల తరబడి ప్రజలను చైతన్య చేస్తున్న కళాకారులందరికి నెలకు 5000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నేపు వెంకట్, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య పనివా రాలసం ఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పెండెం వెంకటేశ్వర్లు, మహిళ సంఘం మండల అధ్యక్షురాలు తొంట మాధవి ,నాయకురాలు బోడ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజానాట్యమండలి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బోడ సోమ నర్సయ్య, ఉపాధ్యక్షులు మొగుళ్ల శేఖర్ రెడ్డి, పులకరపు మల్లేశం, ప్రధాన కార్యదర్శి గొలుసుల యాదగిరి, సహాయ కార్యదర్శులు ఎర్ర బాబు, ఎర్రబెల్లి వెంకటమ్మ, తొంట పెద్ద నర్సమ్మ, బోడ నిర్మల బోడ లక్ష్మిలను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు బోడ సోమనర్సయ్య తెలిపారు.

# ఎమ్మెల్యే సామేల్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**మోత్కూరు, మే 09 (వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ యాదమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శనివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య దంపతులు మొక్కను అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల కాంగ్రెస్ నాయకులు బద్దం నాగార్జున్ రెడ్డి,ఎడ్ల శ్రీను,నరేష్, నాగులు,గడ్డం లక్ష్మయ్య, జిట్ట రాములు కందుకూరి మురళి,గడ్డం రమేష్,కందుకూరి నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**